# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 2. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 3. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | ... | రు. 116-00 | రు. 95-00 |
| 4. | కలకాలం నిలిచేది | తటవర్తి రామచంద్రరావు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 5. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 6. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 7. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | ... | రు. 150-00 | రు. 130-00 |
| 8. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 9. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | ... | రు. 80-00 | రు. 70-00 |
| 10. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 11. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 60-00 | రు. 50-00 |
| 12. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | ... | రు. 100-00 | రు. 80-00 |
| 13. | కథావాహిని - 2004 | 34 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 14. | కథావాహిని - 2005 | 30 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 15. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 16. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 17. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 18. | కథాప్రహేళిక కథలు | వివిన మూర్తి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 19. | ఔనా...! *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 20. | చంద్ర కార్టూన్లు | చంద్ర | ... | రు. 120-00 | రు. 100-00 |
| 21. | విలువల వెల ఎంత? | ఎలక్ట్రాన్ | ... | రు. 150-00 | రు. 130-00 |
| 22. | ఐసిసియు *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 23. | వీరవిక్రమార్కము (అను) బొమ్మలు చెప్పిన కథలు | పాలెపు బుచ్చిరాజు | ... | రు. 80-00 | రు.70-00 |
| 24. | కథావాహిని - 2007 | 26 మంది రచయితలు | ... | రు. 130-00 | రు. 110-00 |
| 25. | కథావాహిని - 2008 | 24 మంది రచయితలు | ... | రు. 130-00 | రు. 110-00 |
| 26. | అందేవ్ కథలు | అందే గోపాలకృష్ణమూర్తి | ... | రు. 150-00 | రు. 130-00 |
| 27. | కథావాహిని - 2009 | 36 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 28. | మా కుటుంబం *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | ... | రు. 150-00 | రు. 130-00 |
| 29. | కోతి రాతలు *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 30. | కథావాహిని - 2010 | 28 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 31. | అగ్నిమాల *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | ... | రు. 60-00 | రు. 50-00 |
| 32. | మృత్యులోయ *(పిల్లల రంగుల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | ... | రు. 150-00 | రు. 130-00 |
| 33. | తెలుగు కవుల అపరాధాలు | ఇంద్రగంటి శ్రీకాంతశర్మ | ... | రు. 80-00 | రు. 70-00 |
| 34. | ఒకే ఒక్క మిథునం *(1/4 డెమిసైజు)(10 కాపీలు)* | శ్రీరమణ | ... | రు. 600-00 | రు. 500-00 |
| 35. | కపాల దుర్గం *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | ... | రు. 150-00 | రు. 130-00 |
| 36. | కథావాహిని - 2012 | 22 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 37. | కుజుడి కోసం *(నాలుగో సహస్రాబ్ది నవల)* | డా. చిత్తర్వు మధు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 38. | అగ్రహారం కథలు | వేదుల సుభద్ర | ... | రు. 200-00 | రు. 180-00 |
| 39. | మన ప్రాచీన చరిత్ర - ఒక కొత్త చూపు | కవన శర్మ | ... | రు. 70-00 | రు. 60-00 |
| 40. | హంతకత్రయం *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం | ... | రు. 180-00 | రు. 160-00 |
| 41. | రామకాండం *(1/4 డెమి సైజు)* | కవన శర్మ | ... | రు. 150-00 | రు. 130-00 |
| 42. | అజ్ఞాత శత్రువు *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం | ... | రు. 180-00 | రు. 160-00 |
| 43. | తోడు *(మూడు నవలలు)* | అక్కినపల్లి సుబ్బారావు | ... | రు. 180-00 | రు. 160-00 |
| 44. | కథావాహిని - 2013 | 23 మంది రచయితలు | ... | రు. 180-00 | రు. 160-00 |
| 45. | శత్రుదేవోభవ | వసుంధర | ... | రు. 180-00 | రు. 160-00 |
| 46. | బీనాదేవీయం | బీనాదేవి | ... | రు. 180-00 | రు. 160-00 |
| 47. | డిటెక్టివ్ వెంకన్న కథలు | వసుంధర | ... | రు. 180-00 | రు. 160-00 |
| 48. | డిటెక్టివ్ వెంకన్న పరిశోధనలు | వసుంధర | ... | రు. 200-00 | రు. 180-00 |

**A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. TALPA SAI**

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్ముకు తోడు *రిజిష్టర్డు పోస్టు ఖర్చు నిమిత్తం రూ.17/- అదనంగా* జతచేసి ఎమ్.ఓ/మల్టిసిటీ చెక్/ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి కోరిన పుస్తకాలను రిజిష్టర్డు పోస్టులో పంపగలము. **V.P.P.** పద్ధతి లేదు.

DD to be drawn in favour of '**VAHINI BOOKS**' payable at 'HYDERABAD'

# నెల నెలా మార్కెట్లో 'రచన' కొనుక్కుంటున్న రచనాభిమానులకు

# ముఖ్య గమనిక!

## ఏప్రిల్ నుండి 'రచన' మార్కెట్లో కొద్దికొద్దిగా కొన్ని పట్టణాలలో మాత్రమే లభ్యం!

✪ ✪ ✪

ఆంధ్రప్రదేశ్ మొత్తానికీ మార్కెటింగ్ బాధ్యతలను తాత్కాలికంగా మరొక సంస్థకు అప్పజెప్పడం జరిగింది.

ఈ ఏర్పాటు ఎంత కాలం కొనసాగుతుందో వేచి చూడాలి.

✪ ✪ ✪

'రచన' కాపీలు

ఆంధ్రప్రదేశ్ ; బెంగుళూరు మరియు కోయంబత్తూరు

రైల్వే స్టేషన్‌లలోని హిగిన్‌బాథమ్స్ స్టాల్స్‌లో లభిస్తాయి!

✪ ✪ ✪

మీ ఊళ్లో ఏ నెలైనా 'రచన' అలభ్యమైతే అందుకు కారణం సంచిక ప్రచురింపబడకపోవడం మాత్రం కాదని గమనించగలరు.

✪ ✪ ✪

హైదరాబాదులో

నవోదయా బుక్ హౌస్ (ఫోన్ : 24652387)

(ఆర్యసమాజ్ మందిర్ ఎదురు గల్లీ : కాచిగూడ చౌరాస్తా)లో

ప్రతీ నెలా 'రచన' కాపీలు తప్పక దొరుకుతాయి!

మీ ఊళ్లో 'రచన' దొకడం లేదా? - తరణోపాయం :

నెల నెలా మార్కెట్లో 'రచన' కొనుక్కుంటున్న రచనాభిమానులు

**చందాదారులుగా చేరడమే!**

అందరి సహకారం కోరుకుంటున్నాము!

సంపుటి : 14
సంచిక : 2
మే : 2014

ఇంటింటిపత్రిక

258

పేజీలు : 100
వెల : ` 30/-

ముఖచిత్రం : దెబ్బకు ఠా..... ఠా..... !!! :: చిత్రకారుడు : చంద్ర

చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net

సంపాదకీయం..... 5

## కథలు

కథాపీఠం కథ ...
విషాదమోహం - దాట్ల దేవదానం రాజు 20
పంపకాలు - కవనశర్మ 26
మారుతున్న కుటుంబ సంబంధాల కథల పోటీలో...
బహుమతి పొందిన కథ...
ఏడు రంగులు - యెన్నం ఉపేందర్ 30
అపాత్రదానం!!!? - ఎ.జి. కృష్ణమూర్తి 34
ఆఫ్రికన్ కథలు :: చిన్నారాణి మరణం
- బిరగో డియోప్ :: కవన శర్మ 46
'జ్యోతి' బహుమతి కథాపురస్కారం పొందిన కథ :
క్షీరసాగరం - మైథిలి అబ్బరాజు 42
కథాపీఠం కథ ... ఇలాగే బతకాలేమో!
- ఎమ్.వి.వి. సత్యనారాయణ 58
కథాపీఠం కథ ... తురుపు
- అంగర వెంకట శివప్రసాదరావు 64
కథాపీఠం కథ ... ఆకులు రాల్చిన కాలం
- పాలగిరి విశ్వప్రసాద్ 70
కథాపీఠం కథ ...
కథ...థక - పి.కృపాకర్ 83

## సీరియల్ రచనలు

మరో పుష్కరమ్
- బి.వి.ఎస్. రామారావు 12
చిలకా ఎగిపో....!
- వసుంధర 87
అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 94

## శీర్షికలు

పజిలింగ్ పజిల్ - 258
నిర్వహణ : 'విరించి' 8
కిరణ్‌ప్రభ కవిత - కరుణాకర్ రేఖాచిత్రం 11
సాహితీ వైద్యం - వసుంధర 40
అమృతవర్షిణి - డా॥ కె.వి.రమణ 57

## అక్కడక్కడక్కడా

చంద్ర కార్టూన్లు

**వచ్చే సంచిక కథకులు**
**జి.యస్. లక్ష్మి : ఎ. అన్నపూర్ణ : వెలమకన్ని మధుమతి తదితరులు**

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika. All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**'రచన' కార్యాలయం**

**చిరునామా**
1-9-286/2/పి : విద్యానగర్
(రాంనగర్ గుండు దగ్గిర)
హైదరాబాద్ -500 044
ఫోన్ : 040 - 2707 1500

✪ ✪ ✪

*సంపాదకుడు*
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**
*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***





**ఏ**డవ దశ సార్వత్రిక ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 117 స్థానాల్లో బరిలో ఉన్న అభ్యర్థుల్లో వందల కోట్లలో ఆస్తు లున్న వారు అనేకులని ఒక నివేదిక తెలిపిందట. ఈ 7వ దశలో పోటీ పడ్తున్న లోక్‌సభ అభ్యర్థులందరిలోనూ అత్యధిక ఆదాయంగల వారిలో ఒకటి, మూడు స్థానాలు మన రాష్ట్రా నికి చెందిన వారివే కావడం మన నాయకులందరూ గర్విం చదగిన (?) అంశం! వీరంతా వందల కోట్లలో ఉన్న తమ ఆదాయాన్ని వచ్చే ఎన్నికల నాటికి వేల కోట్లలోకి పెంచుకో వడం మీదే దృష్టి ఉంచి మరీ రాబోయే ఐదేళ్లూ 'ప్రజాసేవ' చేస్తారు. మరి సామాన్యుడి ఆదాయం సంగతేమిటంటే వారికి 'బంగారు'/ 'స్వర్ణ' రాష్ట్రాలను మేమే తేగలం అన్న నాయకుల వాగ్దానాలే తిరుగు లేని కంటితుడుపు సమాధానం! 'కాబోలు సుమా' అనుకుని యధా విధిగా ఓటేయడం సామాన్యుడి వ్యసనం! అన్ని రకాల వ్యసనాలకూ మందులు కనుక్కుంటున్నారుగానీ దీనికి మాత్రం ఏ మందూ కను క్కోరు – కనుక్కోనీయరు! అలా జరిగిన నాడు నాయకుల అస్థిత్వమే ప్రశ్నార్థకమౌతుంది కదా మరి!

✪ ✪ ✪

ప్రతీ ఏడాదీ గ్రంధాలయ సంస్థలు రచయితలు, ప్రచురణ కర్తల దగ్గర నుంచి పుస్తకాలు కొంటుంటాయి. ఠంచనుగా, 'ఇదిగో డిస్కౌంటు పోను మీరు పంపిన పుస్తకాల బిల్లు తాలూకూ సొమ్ముకు డి.డి. జతచేస్తున్నాము' అంటూ రిజిష్టర్డు పోస్టులో ఉత్తరం పంపు తారు. కానీ చాలా సందర్భాలలో డి.డి. ఉండదు. వెన్వెంటనే ఆ సంస్థ ముఖ్యాధికారి ఓ పెద్ద కట్ట డి.డి.లు పట్టుకుని పేరుపేరునా అందరినీ స్వయంగా కలిసి అధీకృత డిస్కౌంటు కన్నా కొంత ఎక్కువ సొమ్మునే నగదు రూపేణా ఇవ్వమని కోరుతాడు – ఇది మామూలుగా ప్రతీ ఏడూ అందరూ ఇచ్చేదేననీ చెబుతాడు. ఉత్తరంతో పాటుగా డి.డి. పంపినవారు ఫోన్ చేసి మరీ ఈ ఫార్మా లిటీ గురించి విశదీకరించి, వారి స్వంత బ్యాంక్ఎకౌంట్‌లో జమ చేయమనో, ఎం.ఒ. చేయమనో కోరుతారు. ఈరకమైన ఫార్మాలిటీ ఆదాయం(?) ప్రతీ ఏడాదీ కొన్ని పదుల లక్షల్లో ఉంటుందట. కొందరు ప్రచురణకర్తలు మంచి స్థాయి కొనుగోళ్ల కోసం ముందు గానే చెల్లింపులు చేస్తారట కూడానూ! ఇలాంటి ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకునే కొనుగోళ్లు జరుపుతారట. 'మా అధ్యక్షులు రాజకీయ నాయకులు – వారి ఆదేశం మేరకే మేమిలా 'దండు'కుంటున్నాం' అన్నది వారి డిఫెన్స్! దీనికి ఎటువంటి సాక్ష్యమూ ఉండదు – దొరకదు, చిక్కదు–దొరకదు తరహాలో!

కేవలం గ్రంధాలయాలకు అంటగట్టడానికి మాత్రమే పుస్తక ప్రచురణ చేసేవారికి ఈ పద్ధతి ఉభయతారకం. పుస్తకాలు ప్రచురిస్తు న్నాం కాబట్టి గ్రంధాలయాలకు కూడా అందజేస్తున్నాం అనే వారికి ఈ పద్ధతి మింగుడు పడని గరళం! 'ఈ ఫార్మాలిటీ మా వంటికి సరిపడదు' అనే నిజాయితీపరులైన రచయితలకీ, ప్రచురణకర్తలకీ ఈ పరిస్థితి అసిధారావ్రతం!

'లంచం పుచ్చుకోవడం ఎంత నేరమో ఇవ్వడమూ అంతకన్న పెద్ద నేరం' అన్న స్లోగన్ మన చెవుల్లో మార్మోగుతూనే ఉంటుంది. కానీ మన చెవులే తుప్పు పట్టి పోయాయి! కొందరైనా రచయితలూ, ప్రచురణకర్తలూ ఒక త్రాటిపై నిలబడి ఈ రుగ్మతని రూపుమాపాల్సిన ఆవశ్యకత ఈనాటి 'బంగారు'/'స్వర్ణ' రాష్ట్రాల నేపధ్యంలో ఒక చారిత్రక అవసరం! సరస్వతీ నిలయాలు కూడా అక్రమార్కుల కబ్జా కోరల్లో చిక్కుకుని భ్రష్టుపట్టిపోవడానికి కారణభూతులైన అధికార గణం నుంచీ, అందుకు సహకరిస్తున్న వారి నుంచీ కాపాడుకోవాల్సిన బాధ్యత నిబద్ధత కలిగిన ప్రతి ఒక్కరిదీనూ! నాయకులెవరూ పూను కోరు – దీనికన్నా పెద్ద సమస్యలున్నాయంటూ కప్పదాటు వేస్తారు.

ప్రతి సంస్కరణకీ మొదటి అడుగు అంటూ ఉంటుంది. ఈ అడుగుకి మరో అడుగు జత కలుస్తుందా?!

**258**

**ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**




### నెల నెలా రెండు కథలకు, చెరో అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!

శ్రీ జనార్దన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. 'గుడి' (నవల), 'నాకు నేను రాసుకున్న ప్రేమలేఖ' (విలక్షణ రచన), కవిగానే కన్నుమూస్తా (కవితలు) – నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. 'గుడి' నవల ఆధారంగా మంచి అభిరుచితో 'దేవస్థానం' చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. దాన్ని చూసిన ఓ మిత్రుడు 'సినిమా అంటూ తీస్తే ఇలాంటి సినిమానే తీయాలి' అన్నాడు. అదీ ఆ సినిమా స్థాయి!

ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథలలో రెండింటికి చెరో అర్థ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. ఏప్రిల్, 2014 'రచన'లో ప్రచురింపబడిన – **'కృష్ణలంక' : పాలెపు బుచ్చిరాజు : 'సమీర' : గంధం యాజ్ఞవల్క్యశర్మ** - కథలను ఈ బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకులకు అభినందనలు!

బహుమతి ప్రదాత అందజేసిన చెక్కులను కథకులకు పంపడం జరిగింది.

– సంపాదకుడు

# రచనాభిమానులైన చందాదారులు తరచూ అడిగే ప్రశ్న...

# "మా చందా కాలపరిమితి ఎప్పుడు పూర్తవుతుంది.... ???"

**మీ చందా కాలపరిమితి పూర్తయిందని/పూర్తవుతోందని తెలుసుకోవడానికి సులువైన మార్గం:**

ప్రతీ నెలా మీరందుకునే 'రచన' సంచిక కవరు మీది మీ చిరునామా పైన మీ చందా సంఖ్యతో బాటుగా చందా పూర్తయ్యే/పూర్తయిన సంచిక సంఖ్య ఉంటుంది. ఈ సంఖ్యను మీరందుకున్న సంచిక సంఖ్యతో సరిచూసుకుంటే మీ చందా కాలపరిమితి ఏ సంచిక వరకూ ఉన్నదో / ఏ సంచికతో పూర్తయిందో తెలుస్తుంది. దాని ప్రకారం మీ చందా కాలపరిమితిని తగు విధంగా పొడిగించుకోవడానికి వీలవుతుంది.

**ఎందుకిలా... ?**

ఎప్పటికప్పుడు చందాదారులకి రిమైండర్లు పంపాలంటే శ్రమ, టైము సంగతి అటుంచితే పోస్టేజికి మాత్రమే కొన్ని వందల... వందల రూపాయలు వెచ్చించాల్సి వస్తుంది. అంత ఖర్చును 'రచన' భరించడం కష్టమన్నది రచనాభిమానులకు విదితమే కదా!... అందుకే ఈ ఏర్పాటు చేయడం జరిగింది. చాలామంది ఈ పద్ధతికి అలవాటు పడినా ఇంకా చాలామంది అలవాటు పడాల్సిన అగత్యముంది.

**'రచన'ను బహుమతిగా పొందుతున్న చందాదారులు :**

ఎందరో రచనాభిమానులు తమ బంధువులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు 'రచనను బహుమతిగా పంపమని చందా కడుతున్న విషయం అందరికీ విదితమే! వారు కట్టిన చందా కాలపరిమితి ముగిసిన మీదట 'రచన' అందుకుంటున్న వారు తమంత తామే చందా కాలపరిమితిని పొడిగించుకోవడం ధర్మం కదా!... కాబట్టి మళ్లీ మొదట కట్టిన వారే పొడిగింపు చందా కూడా కట్టాలనుకోకుండా ఆలోచించి తగు నిర్ణయం తీసుకోగలరు!

బకాయిదారులైన చందాదారులు :

**చందా కాలపరిమితి ముగిసిన చందాదారులు – కారణాలు ఏవైనాగానీ – పొడిగింపుకు అనుకూలురు కాకపోతే కనీసం ఆ విషయం మాకు తెలియజేస్తే ఇక మీదట వారికి పత్రిక పంపడం నిలుపు చేస్తాము.**

చెక్కులు/డి.డి.లు/ఎం.ఒ.లు పంపే చందాదారులకు సూచనలు :

– చెక్కుల మీద కేవలం **M/s. RACHANA** అని మాత్రమే రాయాలి. ముందుగానీ, తర్వతగానీ ఏవిధమైన విశేషణాలూ (**the Editor ; payable at Hyderabad ; Telugu monthly etc., etc.,**) రాయకూడదు. అలా రాసిన చెక్కులను బ్యాంకు అంగీకరించదు.

**- Payable at Hyderabad** అన్నది డి.డి.లకు మాత్రమే వర్తిస్తుందని గమనించగలరు.

– ఎం.ఒ.లలో అవి పంపేవారి వివరాలేమీ స్పష్టంగా పోస్టల్ వారు రాయరు. అంచేత ఎం.ఒ.లు పంపేవారు విధిగా పూర్తి వివరాలతో ఉత్తరం కూడా రాయాలి. ఉభయుల సౌలభ్యం కోసం అందరూ ఉత్తరాలలో తమ ఫోన్ నెం. రాయగలరు.

**257 (ఏప్రిల్, 2014) సంచిక వరకూ చందా కాలపరిమితి పూర్తయిన వారందరికీ ఆ వివరాలు తెలుపుతూ, ఎంత సొమ్ము పంపడం సమంజసమో సూచిస్తూ ఉత్తరాలు రాయడం జరిగింది. ఖర్చు తడిపి మోపెడయింది. అది వేరే సంగతి!**

**విదేశీ చందాదారులకు ఇలా రాయాలంటే ఖర్చు తడిపి 'మోపెడు'తో సరిపెట్టుకోదు - 'విమాన' మంతవుతుంది. ఆ కారణంగా వారంతా తమ ఇ-మెయిల్ 'ఐడి'లు తెలియజేస్తే బకాయి వివరాలు తెలియజేయగలమని మనవి.**

ఈ విషయమై చందాదారులందరూ పెద్ద మనసు చేసుకుని తక్షణం స్పందించి, సహకరించగలరని ఆశిస్తూ...

– సంపాదకుడు

# కిరణ్‌ప్రభ చిటారుకొమ్మ చిరునామా

అముద్రిత (2006) కవితా సంపుటి (కవితా సంపుటి) సౌజన్యంతో

రేఖాచిత్రం



## నిరీక్షణ... అన్వేషణ

స్వచ్ఛమైన బాల్యంలో -
పాలిచ్చే అమ్మ కోసం
ఆడుకునే బొమ్మ కోసం
తోడొచ్చే తమ్ముడి కోసం
కొంత నిరీక్షణ... మరికొంత అన్వేషణ!
దాగుడు మూతల యౌవనంలో-
కలలు నిజమయ్యే క్షణాల కోసం
గాయాల్ని గేయాలుగా మార్చే స్నేహాల కోసం
స్వగతాలు ప్రబంధాలయ్యే అనుభవాల కోసం
కొంత నిరీక్షణ... మరికొంత అన్వేషణ!!
చీకటి ముసిరే ముసలితనంలో -
ఓ చిరు పలకరింపు కోసం
కుశలమడిగే ఆత్మీయతాస్వరం కోసం
నిన్ను నిన్నుగా గుర్తించే మనసు కోసం
కొంత నిరీక్షణ... మరికొంత అన్వేషణ!!!

(నవంబర్ 1998)




తండ్రి రాజయ్యకి గుండెపోటు వచ్చిందని రామచంద్రంకి, తమ్ముడు సౌమిత్రి, "అన్నయ్యా! ఇక్కడి డాక్టర్లు నాన్నని పట్నం తీసుకువెళ్లి అక్కడి ఆస్పత్రిలో చూపించమంటున్నారు. నాకు భయంగా ఉంది. నువ్వు కారు తీసుకురా నాన్నని తీసుకువెళ్దాం. మావయ్యకి కూడా కబురు చెప్పాను" అంటూ ఫోను చేసాడు.

రామచంద్రం "వీడు నా తరువాత పదేళ్లకి పుట్టడం వల్ల, అన్ని పనులు నాన్ననో నన్నో అడిగి చేయటం అలవాటు అయింది. వీడికి నలభై అయిదేళ్లు వచ్చినా స్వంతంగా

నిర్ణయాలు తీసుకోవటం చేయదు. మనం పట్నం దారిలోనే కదా ఉన్నది. నాన్నని అక్కడ్నుంచి టాక్సీ మాట్లాడుకొని తీసుకురావచ్చు కదా. మనం ఇక్కడ్నుంచి డబ్బు ఏర్పాటు చేసుకొని కారు మాట్లాడుకొని వెళ్లేసరికి ఓ పూట ఆలస్యం అవుతుంది కదా" అని భార్య సీతాలక్ష్మితో కొంచెం విసుగ్గా అన్నాడు.

"సర్లెండి మీరు డబ్బు సంగతి, టాక్సీ సంగతి చూడండి నేను బట్టలు సర్ది, పిల్లలను పక్కవాళ్లకు అప్పచెప్పి రెడీగా ఉంటాను" అంది ఆమె.

పక్కింటివారు, "ధైర్యంగా వెళ్లిరండి. అంతా సవ్యంగా ఉండాలని దేవుడికి దండం పెట్టుకోండి. మీ పిల్లలని మేం చూసుకొంటాం" అన్నారు.

రామచంద్రం ఉంటున్న ఊరుకి, తండ్రి తమ్ముడూ ఉంటున్న స్వంత ఊరికి రెండు గంటల ప్రయాణం. కారు పల్లె వైపు కదిలింది. నున్నని తారు రోడ్డు పది కిలోమీటర్ల వరకే... ఆపైన గతుకుల రోడ్డే! నున్నని తారు రోడ్డు అంతమయ్యేచోట రోడ్డుకి ఓ వైపు వాగు, ఆ వాగు నానుకొని పంట పొలాలు ఉంటాయి. రెండో వైపు దూరంగా కొండలు. కొండలకి, రోడ్డుకి మధ్యగా, కొత్తగా వేసిన ఇళ్ల స్థలాల లేఅవుటు ఉన్నాయి. ఆ లేఅవుట్‌లో రామచంద్రం తండ్రి ఓ స్థలం కొనిపడేసాడు. కానీ ఆ కాలనీ పూర్తిగా డెవలప్ అవటానికి ఓ అయిదేళ్లు పడ్తుంది. ప్రస్తుతానికి రోడ్లు వేస్తున్నారు. ఆ స్థలాన్ని రామచంద్రం వేలుపెట్టి సీతాలక్ష్మికి కార్లోంచి చూపించాడు.

"మనకి దగ్గరే" అంది సీతాలక్ష్మి, ఉత్సాహంగా.

రామచంద్రం, "ఇంకా కొళాయిలు పడాలి" అన్నాడు రామచంద్రం నిర్లిప్తంగా.

రామచంద్రం, అతని భార్య ఇల్లు చేరారు. రాజయ్య వచ్చిన కొడుకుని, కోడలుని కళ్లు తెరిచి చూసాడు. తండ్రిని, తండ్రి చుట్టూ ఆతురతతో, ఆశతో నిలబడ్డ జనాన్ని రామచంద్రం చూసాడు. తల్లి ముఖంలో బెంగ కొట్టవచ్చినట్టుంది. తమ్ముడు సౌమిత్రి, మరదలు ఉమ – వాళ్ల పిల్లలు, వచ్చిన వాళ్లను కళ్లతోనే పలకరించారు. మాటలు పెగలలేదు.

అక్క శాంతకి భర్తా, మేనమామ అయిన కిష్టయ్య, "బావా నీ పెద్ద కొడుకు రాముడు వచ్చాడు. ఇంక భయం లేదు" అన్నాడు.

"కారు తెచ్చాను" అన్నాడు రామచంద్రం.

స్టెతస్కోపులో గుండె చప్పుడు వింటున్న తెల్లబట్టల ఎల్.ఎమ్.పి. డాక్టరు, "తులసి తీర్థం పొయ్యి రాముడూ" అని తేల్చి చెప్పాడు.

రామచంద్రంకి మరదలు ఉమ తులసి తీర్థం ఉన్న గ్లాసు అందించింది. అతను చెంచాతో తీర్థం పోస్తుంటే తల్లి లలితమ్మ, అక్క శాంత ఆపుకోలేక ఘొల్లుమన్నారు. వారితో పాటే సీతాలక్ష్మి, ఉమ ఏడుపులు మొదలు పెట్టగానే అంతవరకు ఉన్న నిశ్శబ్దం భళ్లున బద్దలైంది. కొడుకులకి కిష్టయ్య, ఇతర బంధువులు తరువాత జరగాల్సిన విధుల విషయం గుర్తుచేసారు.

జరపవలసిన కార్యాలని, అన్నదమ్ములిద్దరూ, నలుగురు మెచ్చుకొనేలా జరిపారు. వాటికి రాజయ్య మనవలు, వియ్యాలవారు అందరు వచ్చారు. లలితమ్మ పసుపు కుంకుమలు, గాజులు నిర్లిప్తంగా విడిచిపెట్టింది.

మరో ముఖ్యమైన తంతంగం ఉంది. అది అందరి మనస్సులో మెదుల్తూనే ఉంది.

అది పంపకాలు.

సీతాలక్ష్మి, "మనం మీ తమ్ముడికి అన్యాయం చేయ్యనూ వద్దు. మనం అన్యాయం అయిపోనూ వద్దు" అంటూ పది రోజులుగా భర్తకి చెప్తూనే ఉంది.

ఉమ, "మీరు అన్నీ మీ అన్నగారు చెప్పినట్లు చేస్తారు. కానీ ఈ ఇంటి విషయంలో నేను చెప్తున్నట్టు మనకే కావాలని చెప్పండి. వాళ్ల ఊరికి దగ్గరగా మామయ్య కొన్న స్థలం వాళ్లని తీసుకోమనండి" అంటూ భర్తకు చాలా రోజులుగా నూరి పోస్తూనే ఉంది.

దూరపు చుట్టాలని సాగనంపాక, పంపాకల విషయంలో కూతుళ్లకి అల్లుళ్ళకి న్యాయం జరిగేలా చూడటానికి, ఇద్దరి అత్తమావలు మిగిలారు. అయితే పంపకాల విషయంలో తాము అనవసరంగా తలదూర్చి అల్లుళ్ల కోపానికి గురికారాదన్న ఇంగిత జ్ఞానంతో జరగబోతున్న తతంగానికి ఉత్సాహంకల సాక్షులుగా చూస్తూ ఉన్నారు.

చిన్నవాడు నోరు విప్పాడు.

"అన్నయ్యా! నాన్నెప్పుడూ 'చిన్నోడా! మమ్మల్ని కనిపెట్టుకొని ఉన్న నువ్వే ఈ ఇల్లు తీసుకోరా' అనేవాడు. విల్లు రాయకుండా హఠాత్తుగా పోయాడు. నాన్న మాట నువ్వూ వినే ఉంటావు"

"నాన్న నీతో అనగా నేను వినలేదు. నాన్న నాతో అనలేదు" అన్నాడు పెద్దవాడు.

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# సాహితీ వైద్యం

నిర్వహణ: వసుంధర



## ముందుమాట

### అశ్వత్థామ హతః

**చి**న్నవరం పేరుకు తగ్గట్లే చిన్న గ్రామం. ఆ ఊరికి రోడ్లు లేవు. కరెంటు లేదు. నీటి సదుపాయం లేదు. ఉన్నవల్లా – మొక్కుబడులకో గుడి, పలుకుబడులకో బడి, చినుకు పడితే బంగారం పండే మట్టి.

ఊళ్లో ఎవ్వరికీ సెంటు భూమి లేదు. ఆ ఊరి పొలాల యజమానులు పట్నంలో ఉంటారు. ఊళ్లో సన్నకారు రైతులు వాటిని కౌలుకి తీసుకుని సాగు చేస్తారు. వాళ్లు పొలం పని చేసిన రైతుకూలీలకు జీతాలిస్తారు. పట్నంలో యజమానులకి శిస్తు కడతారు.

ఊళ్లో తుఫానొచ్చి పంటలు మునిగిపోవచ్చు. ఎండలెక్కువై నేల బీటలు తీయవచ్చు. యజమానుల శిస్తు చెల్లించి తీరాల్సిందే. ఆ అవసరానికి వాళ్లకు అప్పివ్వడానికి పట్నంనుంచి ఓ పైసావాలా వచ్చి హెచ్చు వడ్డీకి అప్పిచ్చి వాళ్లని ఋణగ్రస్థుల్ని చేస్తాడు.

అక్కడ ఓ సన్నకారు రైతు కొడుకు సన్నబాబు. పేరుకుతగ్గట్లే – ఎత్తులో, అందంలో, పనిలో, చదువులో – అన్నింటా సన్నమేనని అంతా ఎగతాళి చేసేవారు. కోపమొచ్చినా, పేదవాడి కోపం పెదవికి చేటని సరిపెట్టుకునేవాడు సన్నబాబు. కానీ – తనకి పదిహేనేళ్ల వయసులో, ఓ రైతుకూలీ కొడుకు సత్తి తన నడక చూసి నవ్వితే, తనకంటే పేదవాడు తనని చూసి నవ్వాడని కోపమొచ్చి, వాడిమీద గట్టిగా అరిచాడు సన్నబాబు. అన్నీ సన్నమైన సన్నబాబుకి అంత పెద్ద గొంతుంటుందని ఊహించని సత్తి హడిలిపోయాడు. వాడతడికి దణ్ణంపెట్టి, 'ఇంత పెద్ద గొంతుంది. నోటికొచ్చినట్లు మాట్లాడేవంటే – నీకు నాకంటే పెద్దవాళ్లు కూడా భయపడతారు' అని కితాబు కూడా ఇచ్చాడు. అలా వాడు తనకి తెలియకుండానే సన్నబాబుకి బోధివృక్షమై – ఇంటా బయటా గెలిపించాడు.

'కాయకష్టం నావల్ల కాదు. నన్ను చదివించు' అన్నాడు సన్నబాబు తండ్రితో. 'ఐదు ఫెయిలైన నీకు చదువేంటిరా' అని తండ్రి కసిరితే – 'పట్నం పంపించు, ట్యూషన్లు పెట్టించు' అని ఆయన బలహీనతమీద దెబ్బకొట్టాడతడు. అలా – తన బలహీనతని కప్పి పుచ్చుకుందుకు, ఎదుటివాళ్ల బలహీనతమీద దెబ్బకొట్టడాన్ని – కొన్నేళ్లు ఇంట్లోనూ, ఆ తర్వాత ఊళ్లోనూ ప్రాక్టీసు చేసి ఆ విద్యలో పరిణతి సాధించాడు. ఊరికే నోరేట్టుకు పడితే ఊళ్లో ఎవరూ ఎంతోకాలం ఊరుకోరని, క్రమంగా తన దాడిని పట్నంలో యజమానుల మీదకి మళ్లించాడు. వాళ్లు ఎక్కడో ఉండి తమ కష్టాన్ని దోచుకుంటున్నారని ఊళ్లోవాళ్లని రెచ్చగొట్టాడు. అది గ్రామస్థులకి బాగా నచ్చింది. పాతికేళ్లొచ్చేసరికి అతడు చిన్నవరానికే కాక, ఆ చుట్టుపక్కల గ్రామానికే పెద్ద నాయకుడయ్యాడు.

సన్నబాబు గ్రామంలో ఉంటే తమ ఆస్తులకి ప్రమాదమని గ్రహించిన యజమానులతణ్ణి పట్నం పిలిపించారు.

అతడికి కోరినదిస్తూ పట్నం దాటి వెళ్లకుండా చూసుకున్నారు. ఐతే ఎదుటివాళ్ల బలహీనతల్ని తెలుసుకుని దెబ్బకొట్టడం బాగా తెలిసిన సన్నబాబు త్వరలోనే అక్కడా రాటుదేలాడు. పదవి లేకుండా కలకాలం నోటితో నెగ్గుకురాలేనని గ్రహించి – తన దృష్టిని రాజకీయాలవైపు మళ్లించాడు. ఏ పార్టీ అతడికి టికెట్ ఇవ్వకపోయినా, చిన్నవరంనుంచి స్వతంత్రుడిగా నామినేషన్ దాఖలు చేశాడు.

అతడు చిన్నవరం వెళ్లి, 'నన్ను గెలిపిస్తే మనూళ్లో అందరికీ సొంత భూములిప్పిస్తా. ఊరికి రోడ్లు, కరెంటు, నీళ్లు, కాలేజీలు తెస్తా. మళ్లీ మీ దగ్గరకొచ్చినప్పుడు ఈ మట్టిని వళ్లంతా రాసుకుని, గుడిలో సాష్టాంగపడతా. ఇది నా ప్రతిజ్ఞ' అన్నాడు. అలా పోటీలో అత్యధిక మెజారిటీతో నెగ్గి, ప్రభుత్వం ఏర్పరచిన పార్టీలోకి మారిపోయి మంత్రి పదవి చేపట్టాడు. నోటిమాటే ఆయుధంగా ఐదేళ్లు ఢిల్లీలో ఉన్నాడు. ఈ మధ్యలో ఒక్కసారి కూడా తన ఊరు గురించి పట్టించుకునే తీరిక దొరకలేదతడికి.

మళ్లీ ఎన్నికలొచ్చాయి. ఈసారి ప్రభుత్వపక్షమే అతడికి చిన్నవరం నుంచి పోటీ చెయ్యడానికి టికెట్టిచ్చింది. సన్నబాబు ఉత్సాహంగా వెంటనే తన ఊరికి కబురంపాడు : 'నా వాగ్దానాన్ని నిలబెట్టుకుందుకూ, ప్రతిజ్ఞ నెరవేర్చుకుందుకూ మనూరు వస్తున్నా' అని.

సన్నబాబు చిన్నవరం వస్తుంటే అతడేం చెబుతాడోనని ఊరంతా ఎదురు చూసింది ఆత్రుతగా. ఘనస్వాగతం పలికింది ఆత్మీయంగా.

సన్నబాబు ఊళ్లో ఓ పొలానికి వెళ్లాడు. అక్కడి మట్టిని వళ్లంతా పూసుకున్నాడు. అక్కణ్ణించి గుడికి వెళ్లి సాష్టాంగ నమస్కారం చేశాడు. తనని గమనిస్తున్న ప్రజలవైపు తిరిగి, 'నేను మాటన్నానంటే నిలబెట్టుకు తీరాల్సిందే – ఇప్పుడు వచ్చే ఎన్నికల్లో నన్ను ఎన్నుకుంటే – ఏంచేస్తానో చెబుతాను' అన్నాడు గర్వంగా.

జనం చప్పట్లు కొడుతూ – అతడు మళ్లీ కొత్తగా ఇచ్చే మాటకోసం ఎదురుచూస్తున్నారు అమాయకంగా....

– వసుంధర




# జీవనాధారం జీవనం

**జీ**వనం అంటే జీవితం. జీవనమంటే జలం. సకల జీవరాశులకు జలమే ప్రాణాధారం. మన జీవితాన్ని మనం పీల్చే గాలి, తీసుకునే జలం, తినే ఆహారం అమృతమయం చేస్తాయి. ఆరోగ్యం కోరుకునే ప్రతి వ్యక్తికి, శక్తి, సామర్థ్యం, బలం, దైహికపుష్టి అవసరం. నీటికి వాటినిచ్చే గుణముంది. నీటి యొక్క ప్రయోజనాలు రెండు రకాలు. ఒకటి అభ్యంత రం. రెండవది బాహ్యం. నీటిని నీటిగా గానీ, ఆ నీటిని కలుపుకున్న ఏ ద్రావక రూపంలోనైనా మనం లోపలికి తీసుకుంటే అది అభ్యంతరం. స్నానానికి ఉపయోగిస్తే అది బాహ్యమనీ అంటాం. త్రాగడం ద్వారా అంతఃశ్శుద్ధి కల్గు తుంది. స్నానం వల్ల బాహ్యశుద్ధి సిద్ధిస్తుంది. నీటిలో ఔషధ గుణాలున్నాయని ఋగ్వేదంలో పేర్కొనబడింది. సూర్యో దయంకంటె ముందే నీటిని త్రాగితే శరీరంలోని వాత పిత్త కఫములు నశించి సుఖంగా నూరేళ్లు జీవించవచ్చని ఆయు ర్వేదం చెబుతుంది. మనం త్రాగిన నీరు లోపలికిపోయి జఠరాగ్నిని ప్రజ్వలింప చేస్తుంది. మాంద్యాన్ని పోగొడ్తుంది. ఉత్సాహాన్ని కల్గిస్తుంది. జఠరాగ్ని ప్రజ్వలిస్తే జీర్ణశక్తి పెరుగు తుంది. కాబట్టి నీరెక్కువ త్రాగాలని, నీటిలోని అగ్నిశక్తి ద్వారా చైతన్యవంతులు కావాలని ఋగ్వేదం మనకు తెల్పింది. అందుకే ఈనాటి డాక్టర్లు కూడ ఎక్కువ నీటిని త్రాగమనీ, వాటర్ థెరపీ ఆరోగ్యానికెంతో మంచిదని సలహా లివ్వడం చూస్తూనేవున్నాం. రంగు, రుచి, వాసన లేకుండా స్వచ్ఛంగా, తేలికగా వుండి మన దాహాన్ని తీర్చి మనస్సుకు తృప్తినిచ్చే దాన్ని స్వచ్ఛజలం అంటాం. చల్లని నీరు రెండు ఝాములకు జీర్ణమవుతుంది. కాచి చల్లార్చిన నీరు ఒక ఝాములో జీర్ణమవుతుంది. గోరువెచ్చని నీళ్లు అర ఝాములో జీర్ణమవుతాయి. ఒక ఝామంటే మూడు గంటలు. బడలికగా వున్నవాళ్లు, కాలేయ వ్యాధి, మూర్ఛ వ్యాధి ఉన్నవాళ్లు చల్లటి నీళ్లు త్రాగటం మంచిది. జలుబు చేసిన వాళ్లు, జ్వరంతో బాధపడుతున్నవారు, కడుపుబ్బర మున్నవాళ్లు, ఎక్కిళ్లతో ఆయాస పడుతున్నవాళ్లు చల్లటి నీళ్లు త్రాగటం భావ్యం కాదు. పాండురోగ పీడితులు, అతిసారబాధితులు కాచి చల్లార్చిన నీళ్లు త్రాగటం మంచిది. ఏనీరైనా వడగట్టి త్రాగటం శ్రేయస్కరం. ఆకాశం నుండి వర్షరూపంగా పడితే దాన్ని అంతరిక్ష జలం అంటాం. అది శ్రమను, బడలికను, దప్పికను పోగొడ్తుంది. మూర్ఛకు మంచి మందు. వర్షపు నీటిని ఇంద్రం అనికూడ అంటాం. ఇంద్రం హితకరం. సముద్రం నుండి వచ్చు నీటి ఆవిరి వర్షంలా కురిస్తే అది సాముద్రోదకం. అది అహితం. కంటి చూపు మందగింపుకు కారణమవుతుంది. వడగండ్లతో వచ్చే వర్షపు నీటిని సారమని అంటాం. మంచుగడ్డలు కరిగి పారిన నీటిని హిమమని అంటాం. నూతిలో జలాన్ని, ఊటలో జలాన్ని, తటాక జలాన్ని సరస్సులోని జలాన్ని – భౌమజలమని అంటాం. ప్రత్యూషకాలంలో భౌమజలం శ్రేష్ఠం. ప్రవహించే జీవనదుల జలాన్ని నాదేయ జలమని అంటాం. హిమాలయ పర్వతాల్లో పుట్టిన నదీజలం అపథ్య కరం. సహ్యాద్రిలో జన్మించిన నదుల్లోని జలం హృద్రోగ కారకం. వింధ్యాచల శ్రేణుల నుండి ప్రవహించే నదీజలం పాండువ్యాధి ప్రేరకం. వర్షాకాలంలోని నదీజలం మంచిది కాదు. అబ్దేవతలు మంగళ ప్రదమైన దృష్టితో మనల్ని చూస్తూంటారనీ, అనునిత్యం వారిని గౌరవిస్తూ వారి అనుగ్ర హాన్ని పొందుతూ వుండాలని ఋగ్వేదమంత్రం మనకెప్పుడో చెప్పింది. అబ్దేవతలంటే నీళ్లే. అందుకే నీటిని జాగ్రత్తగా వాడాలి. దుర్వినియోగం చేయకూడదు. కలుషితం చేయ రాదు. పంచభూతాత్మకమైన మనిషిని ఆరోగ్యవంతునిగా, ఆయుష్మంతునిగా మలిచేది నీరే కనుక – దాని స్థితిని, మన శరీర స్థితిగతులను దృష్టిలో వుంచుకని మంచినీరు సేవించి మంచి జీవనం సాగిద్దాం!! ❖

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020

100 RACHANA ENTINTI PATRIKA (MONTHLY) : MAY, 2014 : RNI NO. APTEL/2001/4453 : Postal Regn. No. H/SE-745/2012-2014




## పిల్లలనే కాదు పెద్దలనూ అలరించే ఈ కథాసంపుటులు వెలువడ్డాయి!

